క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వెంకటేశ్వర విద్యాలయంలో గురువారం 1988–89 పదవ తరగతి విద్యార్థులు 'ఆత్మీయ సమ్మేళనం' నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ఒకరినొకరు తమ ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

నడిపల్లి వీడీసీ ఎన్నిక



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అశోక్, ఉపాధ్యక్షుడిగా గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా సైదులు, కార్యదర్శిగా కే రవి, కోశాధికారిగా బి రవి, సలహాదారుగా కే గంగారాం, సభ్యులుగా బి గంగారాం, చిన్నయ్య, ఎంజోజి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వీడీసీ సభ్యులను మాజీ సర్పంచ్ కులాచారి సతీష్‌రావు, గ్రామస్తులు అభినందించారు.

గౌడ-గీతన్నల చైతన్య యాత్ర



నిజామాబాద్ రూరల్: బోధన్‌లో నేడు గౌడ-గీతన్నల చైతన్య యాత్ర ప్రారంభించనున్నట్లు గౌడ సంఘం జిల్లా నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యాత్రలో రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. వివిధ మండలాల్లో యాత్రను నిర్వహిస్తూ, జిల్లా మొత్తంగా గీతన్నల సమస్యలు తెలుసుకుంటామన్నారు. గీత కార్మికులను చైతన్యం చేస్తూ, యాత్రను మెండోరాలో ముగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని గీతకార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ జెడ్పీచైర్మన్ విఠల్‌రావు



నిజామాబాద్‌రూరల్: హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్ భవన్‌లో గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌ను జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కేటీఆర్‌కు ఆయన స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ



మోపాల్: మోపాల్ ఎస్సైగా యాదగిరిగౌడ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నవీపేట్ నుంచి బదిలీపై మోపాల్‌కు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన గంగాధర్, ఆర్మూర్‌కు బదిలీపై వెళ్లారు.

రూరల్ ఎస్సైగా..



నిజామాబాద్ రూరల్: మండలంలోని రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఎస్సైగా ఆరిఫ్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన జగిత్యాల జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన మహేష్ భీమ్‌గల్‌కు బదిలీపై వెళ్లారు.

రెండో టౌన్ ఎస్‌హెచ్‌వోగా..

ఖలీల్‌వాడి: నగరంలోని రెండో టౌన్ ఎస్‌హెచ్‌వోగా యాసిన్ ఆరాఫత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన జగిత్యాల జిల్లా నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడి ఎస్‌హెచ్‌వో రామ్ సిరికొండకు బదిలీ అయ్యారు.

ఎస్సైకి సన్మానం



సిరికొండ: సిరికొండ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామ్‌ను గురువారం బీఆర్‌ఎస్ నాయకులు సన్మానించారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, అన్సర్, నర్సారెడ్డి, నరేష్, మల్లేష్, బాల్‌రాజ్, వెంకటేష్ ఉన్నారు.



నగర మున్సిపాలిటీలో జెండా వందనం చేస్తున్న మేయర్ నీతూకిరణ్



అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్‌పాల్



రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి



జిల్లా బీఆర్‌ఎస్ కార్యాలయంలో బాజిరెడ్డి గోవర్ధన్, వీజీ గౌడ్

మువ్వన్నెల జెండా రెపరెపలు

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. జిల్లాకేంద్రంతోపాటు ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా సంస్థల నిర్వాహకులు జాతీయ జెండాను ఎగురవేసి, జెండా వందనం చేశారు. అనంతరం జాతీయగీతం ఆలపించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల గురించి, వారి పోరాటల గురించి వివరించారు.

–సాక్షి నెట్‌వర్క్



నగరంలోని బీజేపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి, పార్టీ నాయకులు



సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న అదనపు డీసీపీ (అడ్మిన్) కోటేశ్వరరావు



డీఐజీ క్యాంప్ కార్యాలయంలో.. | ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో.. | బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. | రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో..



జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..



డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయంలో.. | నగరంలో రాధాకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో.. | రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో.. | ధర్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



రూరల్ పోలీస్‌స్టేషన్‌లో..



ప్రభుత్వ మెడికల్ కళాశాలలో.. | తెయూలో.. | జిల్లా బాలభవన్‌లో.. | ఆఫీసర్స్ క్లబ్‌లో..



టీఎన్జీవోస్ కార్యాలయంలో..



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో.. | స్నేహసొసైటీ ఆవరణలో.. | నగరంలోని ఫ్యూచర్‌లైన్ పాఠశాలలో.. | వైఎస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో..



డిచ్‌పల్లి సాక్షి యూనిట్ కార్యాలయంలో..



సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో.. | జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో.. | దుబ్బాక గ్రామంలో.. | నల్లవెల్లి గ్రామంలో..



చంద్రశేఖర్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో..



మోపాల్ పోలీస్‌స్టేషన్‌లో..

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వేషధారణ



స్వాతంత్ర్యసమరయోధుల వేషధారణలో చిన్నారులు

సాక్షి నెట్‌వర్క్: నగరంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పలు పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే పలువురు విద్యార్థులు భరతమాత, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. మోపాల్ మండలంలోని ప్రెసిడెన్సీ హైస్కూల్‌లో విద్యార్థులు తమ కళా నైపుణ్యంతో ఆర్టిక్యులేట్ అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు చిత్రలేఖనం, పెయింటింగ్, సాండ్ ఆర్ట్స్ ద్వారా ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలు–వాటి పరిష్కారాలను అద్భుతంగా ప్రదర్శించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సైన్స్‌ఫేర్ నిర్వహించారు.



పడకల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



నలంద పాఠశాలలో విద్యార్థుల నృత్య ప్రదర్శన



నిశిత కళాశాలలో..



ఆర్ట్స్ ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

భక్తిశ్రద్ధలతో జెండా జాతర

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జెండా బాలాజీ ఆలయంలో గురువారం సర్వసమాజ్ ప్రజాఐక్య సమితి ఆధ్వర్యంలో ఘనంగా జెండా జాతర నిర్వహించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి జెండా బాలాజీ ఆలయంలో పూజలు చేశారు. సాయంత్రం సర్వసమాజ్ సభ్యులు జెండాను ఆర్మూర్ శివారులో అంకాపూర్ గ్రామస్తులకు అందజేశారు.

ఖిల్లా రామాలయం సందర్శన

డిచ్‌పల్లి: మండలంలోని చారిత్రాత్మక ఖిల్లా డిచ్‌పల్లి రామాలయంను గురువారం నిర్మల్ జిల్లా ముథోల్‌కు చెందిన ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సభ్యులు సందర్శించారు. ఈసందర్భంగా రామాయంలో సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చరిత్రను వారు ప్రధాన అర్చకులను అడిగి తెలుసుకున్నారు.



రామాలయం వద్ద నేత్ర వైద్యశాల సభ్యులు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-10.25, 4.30,10.35 మిస్టర్ బచ్చన్(తెలుగు)-1.30,7.35
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)- 10.30 తంగలాన్(తెలుగు)-1.30,7.35 ఆయ్(తెలుగు)-4.35,10.35
స్క్రీన్-3	మిస్టర్ బచ్చన్(తెలుగు)- 10.20,10.40 డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)-1.25,7.30 స్త్రీ-2(హిందీ)- 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-9.00,7.05 మిస్టర్ బచ్చన్(తెలుగు)-12.25,10.30 స్త్రీ-2(హిందీ)-3.50
స్క్రీన్-2	మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.10,7.15 డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-12.35,10.40 కమిటీ కుర్రోళ్లు(తెలుగు)- 4.00
స్క్రీన్-3	స్త్రీ-2(హిందీ)-9.50,1.05,10.40 ఖేల్ ఖేల్ మెయిన్(హిందీ)- 4.20 తంగలాన్(తెలుగు)-7.20
స్క్రీన్ -4	తంగలాన్(తెలుగు)-9.30, 12.50,4.10 ఆయ్(తెలుగు)-7.30 వేదా(హిందీ)- 10.35
దేవి	కమిటీ కుర్రోళ్లు - 11.15 , 2.15 ఆయ్ (తెలుగు)-6.15,9.15
నటరాజ్	స్త్రీ-2(హిందీ)
విజయ్	మిస్టర్ బచ్చన్(తెలుగు)
లలితామహాల్	డబుల్‌ఇస్మార్ట్(తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	150
		లైవ్	110
స్కిన్‌లెస్	180	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,300	వెండి (కిలో)	85,800
22 క్యారెట్స్	67,617		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	25	50	పచ్చిమిర్చి	45	60
బీరకాయ	35	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	60	90	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	70	కరివేపాకు	50	70
మెంతికూర	60	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	50	75	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	90	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

సంక్షిప్తం

విద్యార్థులకు పుస్తకాలు, కుర్చీల వితరణ



ధర్పల్లి: మండలంలోని మైలారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, కుర్చీలను అందజేశారు. సంస్థ అధ్యక్షుడు సోమశేఖర్, నవీన్ కుమార్ రాజేశ్వరి, సంగీత, నవీన్‌రెడ్డి, మహేష్, యుగంధర్, విఠల్ పాల్గొన్నారు.

భోజన ప్లేట్లు..

సుభాష్‌నగర్: నగరంలోని అర్సపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం భోజన ప్లేట్లను శ్రీ విశ్వశాంతి హైస్కూల్ (2001–2002, ఎస్సెస్సీ విద్యార్థులు) అంద



జేశారు. విశ్వశాంతి విద్యార్థులు సిర్ప అమిష్, కోనేరు సురేష్, రాపెల్లి సురేష్, శ్రీకాంత్, నాగరాజు, భాస్కర్, హెచ్‌ఎం వెంకటనారాయణ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదకుటుంబాలకు పుస్తె, మట్టెలు అందజేత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పలు పేదకుటుంబాలకు చెందిన కాబోయే వధూవరులకు గురువారం పుస్తె, మట్టెలు, వస్త్రాలు అందజేశారు. జిల్లా పద్మశాలి సంఘం, అన్నపూర్ణ డెవలపర్స్ సంస్థ అధినేత బిజ్జు దత్తాద్రి, గౌరవ అధ్యక్షులు దీకొండ యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లం హన్మండ్లు, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, రాపెల్లి గురుచరణం, గుడ్ల చంద్రభాగ, ప్రధాన కార్యదర్శి అమరవిక, బల్ల లక్ష్మి, వాసం జయ పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి సత్కారం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని మెడికల్ కళాశాలకు చెందిన వైద్య విద్యార్థిని శివాని ఇటీవల విడుదలైన ఎంబీబీఎస్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చింది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో గురువారం రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థినిని హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ సన్మానించి, అవార్డు అందజేశారు. కాలేరు నరేందర్, వెంకటేశం, అక్షయ్, విజయలక్ష్మి, సాయిశంకర్ ఉన్నారు..